ధర్మాత్ముడు

శ్రీ ఆరాధ్య

అదిఒక చిన్నపల్లె. ఆ పల్లెలో ఒకే ఒక్క పెద్దఇల్లు ఉన్నది. అది ఒక ధనవంతునిది. ఆయన ఒంటరి గాడు. పెళ్లాం, పిల్లలులేరు. చిన్న ప్పటినుండి ఉంటున్న ఒక నౌకరు మాత్రమే ఆ యనకు అండగా ఉన్నాడు.

ఆ పల్లెచుట్టూ కంటికి ఇంపైన దృశ్యాలు న్నాయి. కొంచెం దూరంలో ఒకకొండ. ఆకొండ ప్రక్కగా ఒక చిన్నవాగు ప్రవహిస్తూ ఉంటుంది. ప్రతిరోజూ ఆయన సాయంత్రంపూట నౌకరును వెంట బెట్టుకొని ఆ కొండ వైపుకు షికారు వెళ్తుంటాడు.

సాయంత్రపు ఎండలో ఆకొండ మెరిసిపోతుంటుంది. పచ్చటి కంబళి పరచినట్లుండే పచ్చగడ్డిలో, అక్కడక్కడ తెల్ల తెల్లగా ఆవులు కనిపిస్తుంటాయి. ప్రొద్దుగ్రుంకే వేళకు ఆవులన్నీ కొండమీదినుండి దిగివచ్చి, యింటిదారి పడుతుంటాయి. కడుపునిండా తృప్తిగా మేసి కన్నదూడలు ఆకలితో ఎంతగా అలమటించి పోతున్నాయో అన్న ఆత్రుతతో గబగబ యిల్లకు పోయే ఆ ఆవులనుచూసి ఆయన ఆనందిస్తూ ఉండేవాడు. వాగు మీదినుండి వచ్చే చల్లని పిల్లగాలులకు గుడ్డలు రెప రెప లాడుతుండగా, సుందర ప్రకృతి దృశ్యాలనుజూచి మురిసిపోతూ చీకటి పడే దాకా తిరిగి, తరువాత యింటికి వెళ్లేవాడు ఆయన.

ఇలా కాలం గడుస్తున్నది. ఒక నాడు ఆయన చల్లగాలికి తిరుగుతూ ఉండగా, కొండప్రక్కన ఉన్న కాలిబాట వెంట నలుగురు మనుష్యులు వస్తూ కనిపించారు. ఆ నలుగురూ ఒకే కుటుంబంవారు. ఒక పేదరైతు, అతని భార్య, ఇద్దరు పిల్లలు. తలా ఒకమూట చేతితో పట్టుకొని పోతున్నారు. వారికళ్లు, దవడలు లోతుకు పీక్కుపోయి ఉన్నాయి. నీరసంగా, నిస్సత్తువగా నడుస్తున్నారు. వారిని చూడగానే ఆయనకు జాలివేసింది.

వారందరూ ఆయనకు దగ్గరగా వచ్చారు. ఆరైతు "బాబూ పై ఊరు ఇక్కడికి ఎంతదూరం ఉంటుంది?" అని అడిగాడు.

"నాలుగు మైళ్లుంటుంది."

"అమ్మో! నాలుగు మైళ్లే!" అన్నారు పిల్లలు దిగాలపడి.

"ఆఁ! ఎంతసేపు పడుతుందిలే! చీకటిపడే వేళకు చేరుకుంటాము" అన్నాడు రైతు.

"మీదియేఊరు? ఎక్కడికి వెళ్లాలి?" అని అడిగాడు ఆయన.

"మాది పడమట ఒకపల్లె బాబూ! ఈ యేడాది వర్షాలు పడలేదు. పంటలన్నీ మాడిపోయినాయి. పొట్టకూటికి గడవక, అలా

ఎగువఊళ్ళకెళ్లి కూలి నాలి చేసు కుందామని బయలుదేరాము." అని చెప్పి రైతు మళ్లా నడకసాగించాడు.

కాళ్లీడ్చుకుంటూ తక్కినవారు బయలుదేరారు.

ఆ మాటలు విని ఆయన హృదయం ద్రవించిపోయింది. తక్కిన సుఖాలమాట దేవుడెరుగు. మనిషికి తింటానికి తిండి లేక పోవటం! ఆయన కళ్ల వెంట నీళ్లు కారినాయి.

అలా ఆలోచనలో పడి ఎంత సేపు నిలబడ్డాడో ఆయనకే తెలియ లేదు. బాగా చీకటిపడింది. నౌకరు "బాబూ"అని పిలిచాడు. ఆయన ఉలిక్కిపడి చూశాడు. మారు మాటాడకుండా నౌకరు వెంటబడి ఇంటికి చేరుకున్నాడు.

ఆరైతు, కుటుంబం వారు ఆయన కన్నులముందు కట్టినట్లు కనిపించసాగారు. పిల్లలు "అమ్మా? నాలుగుమైల్లే!" అనటం చెవులలో మార్మోగ సాగింది: "అయ్యో? పాపం వారు నీరసంగా నడవలేక నడవలేక తడిచిపోతూఉంటే, పోనీ. యీ పూటకు ఇక్కడ ఉండి నాలుగు మెతుకులు తినిపొండని చెప్పకపోతినే!" అని విచారించాడు. తన్నుతాను తిట్టుకొన్నాడు. ఆ రాత్రి ఆయనకు అన్నము తిన బుద్ధికాలేదు. నిద్రపట్టలేదు.

మరునాడు అలాగే సాయంత్రం పూట తిరగటానికి బయలుదేరాడు. కరువువచ్చి తినటానికి తిండి లేకుండా పోయినజనం పట్టణానికి చేరుకుంటున్నారు. ఒకస్త్రీ చంటి పిల్లణ్ణి ఎత్తుకొనిపోతున్నది. ఆ పిల్లడు పాలులేక ఆకలితో గుక్క పట్టి ఏడుస్తున్నాడు.

ఆయన ఆమె దగ్గరకువెళ్లి,

"దాహం వేస్తోంది, ఏంచెయ్యను?"

ఫొటో: ఉప్పులూరి వెంకటశ్రీనివాసరావు,—విజయవాడ

"ఏమమ్మా! పాపం ఏడుస్తున్నాడు. కాసిని పాలు పోయరాదూ?" అన్నాడు.

"పాలు ఎక్కడ దొరకుతాయి? నా మొరవిని ఊరికే పాలుపోసే పుణ్యాత్ముడెవరుబాబూ!" అన్నది ఆమెజాలిగా.

ఆయన డేబులోనుండి ఒక రూపాయితీసి ఇచ్చి, "తీసుకుపో! పాలుకొని పోయవచ్చు."అన్నాడు.

సంతోషంతో ఆమె మాట్లాడ లేకపోయింది. ఎవరిస్తారు కరువు రోజులలో అడగకుండా రూపాయి? "బాబూ! మాపిల్లడిని బ్రతికి

★ ధర్మాత్ముడు ★

చారు." అని రెండుచేతులూ దండం పెట్టింది. సంతోషంతో కళకళలాడే ముఖంతో బయలుదేరి పోయింది.

ఒక్కరూపాయి ఇచ్చినందుకు ఆమె పడిన సంతోషం చూచి, ఆయన విస్మయపడ్డాడు. తోటి ప్రాణికి అంతసంతోషం కలిగించ గలిగినందుకు ఆనందించాడు. ఒక్క రూపాయి! పోతేపోయింది. ఆ రూపాయి తనజేబులో ఉండగా ఎప్పుడూ అంత ఆనందం గలిగించ లేదే!.

కొంతసేపయింది. ఆస్త్రీ చాలా దూరంవెళ్లి పోయింది. ఇంతలో ఆయనకిలా అనిపించింది. "అయ్యో పాపపాలకు ఒకరూపాయి ఇచ్చాను గాని, ఆమె తిండి తిన్నదో లేదో విచారించటం మరిచి పోయినాను." చాలా విచారపడ్డాడు.

ఈవిధంగా ఆయన హృదయం నానాటికి ఆర్ద్రమైపోసాగింది. కష్టాలలో ఉన్నవారికి, పేదసాదలకు ఎంతెంత దాన ధర్మాలుచేసినా తరువాత, వారికి చేయవలసినంత సాయం చెయ్యలేదేమో అని కించపడేవాడు.

సుఖంగా, ప్రశాంతంగా నిష్కల్మషమయిన జీవితంగడపటం వలన ఆయన పండుముదుసలి అయ్యేవరకు జీవించాడు. చివరిరోజున ఆయన మరణించే ముందు, ఆయనకు తానుచేసిన దాన ధర్మాలు స్వీకరించి, కృతజ్ఞతతో, అమాయికానందంతో చేతులెత్తి నమస్క-

'అనాసిన్'

నాలుగు మందులను కలిగియున్నది.

'అనాసిన్' నాలుగు మందులయొక్క వైజ్ఞానిక మిశ్రమము ఇది నరముల ముఖ్య స్థానములందు తీవ్రమైన మిశ్రమచర్యను జరిపి, నొప్పి, తలనొప్పి, జలుబులు, జ్వరం, పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రవిముక్తిని కలిగించును.

1. క్వినైన్: అధిక శక్తి నిచ్చు మరియు జ్వరనివారణ మొనర్చు గుణాలకు ప్రఖ్యాతి గాంచినది, జ్వరాన్ని తగ్గించడంలో మిక్కిలి శక్తిగలది.
2. కఫీన్: బలహీనానికి మరియు చిక్కిపోయినందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.
3. ఫెనాసిటిన్: తీవ్రమైన బాధా నివారణి జ్వర నివారణియని ఖ్యాతిచెందినది.
4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్: తలనొప్పి, మరియు అలాటి బాధలను పోగొట్టుటకు మిగుల ఉపయుక్తమైనది

ఈ నాలుగు మందులు సరిగ్గా వైద్యునియొక్క ఔషధయోగము వలె పనిచేయును 'అనాసిన్' గుండెకు హాని కలిగించదు, లేక తడుపును అవకతవక చేయదు. నొప్పి, తలనొప్పి జలుబులు, పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా సురక్షితమైన మరియు రూఢియైన విముక్తికొరకు ఎల్లప్పుడూ 'అనాసిన్'నే వాడండి.

లక్షలాది మందికి బాధావిముక్తిని కలిగించును

మాట్లాడే చిలక మనిషి కాక చిలకా?

దానిపేరు కృష్ణ. అంటే మనిషి. అనుకునేరు. మనిషి కాదు పిల్లి. పిల్లికి 'కృష్ణ' అనే పేరు ఎందుకు వచ్చిందా అని మీకు ఆశ్చర్యం కలగవచ్చును. అది నా పెంపుడు పిల్లి. నల్లగా ఉంటుంది గనుక 'కృష్ణ' అనే సార్థక నామం పెట్టాను. నాతో స్నేహంగా ఉండేది. నా మంచం క్రిందనే పడుకొనేది. నాతో షికారు వచ్చేది. నేను వ్రాసుకొంటుంటే దూరంగా నిశ్శబ్దంగా కూర్చుని నా వంక చూసేది. పొద్దున్నే పాలవాడి కోసం నాకంటే తనే ఎక్కువ ఆత్రంగా ఎదురుచూసేది.

ఒకరోజున నా మిత్రుడొకడు పొరుగూరు వెడుతూ తాను పెంచుతున్న చిలకను నా కిచ్చి, భద్రంగా ఉంచమని చెప్పి వెళ్లాడు. దాన్ని అతడు తిరిగి వచ్చేవరకూ సంరక్షించడం కష్టమే అనిపించింది కాని మిత్రుడిమీద తోసివేయ్యలేక ఒప్పుకున్నాను. అది ఎగిరి పారిపోవడానికి వీలులేకుండా రెక్కలు కట్టి వేయబడి ఉన్నాయి. గరే దాన్ని తెచ్చి నా చిలకకొయ్యమీద కూర్చోబెట్టాను. అక్కడ కూర్చుని అది బిక్కమొహంతో దిక్కులు చూస్తూ, 'ఈ కొత్తబోటి కెందుకు వచ్చానా' అని గజగజ వణుకుతూ ఉంది.

చిలకను కృష్ణ చూసింది. అంతకు ముందు అదెప్పుడూ చిలకల్ని చూడలేదు. ఈ కొత్తప్రాణి ఏమై ఉంటుందా అని దానికి ఆశ్చర్యం కలిగింది. పచ్చని శరీరం, ఎర్రని ముక్కు, చక్కనితోక - ఈ అందమైనమూర్తి ఏమిటి, ఎవరు, ఎక్కణ్ణించి వచ్చింది, ఎందుకు వచ్చింది వగైరా ఆలోచనలు కలిగినట్లున్నాయి దానికి. క్లాసులోకి కొత్తగా అందమైనపిల్ల పుస్తకాలుపుచ్చుకుని వచ్చి, 'కొత్త' చేత కొంచెం బెరుకుచూపులు చూస్తూ కూర్చుంటే తోడిపిల్ల వాళ్ళకు ఎంత చిత్రంగా ఉంటుందో కృష్ణకూ అలాగే అనిపించివుంటుంది.

చాలసేపు దూరాన కూర్చుని చిలకకేసి నిదానంగా చూసింది. తనకు తెలిసిన జంతుశాస్త్రంఅంతా నెమరువేసుకుని ఆలోచించింది. అన్నికోణాలనుంచీ పరీక్షించి చూసింది. అది ఏమైనదీ తెలియలేదు.

"ఇది కోడిమాత్రం కాదు" అని నిర్ధారణగా తేల్చుకున్నమాస్త మంగా మెడపొంగిపెట్టి లేచి, పళ్ళు విరుచుకుంది. మరొకమూలకు వెళ్ళి మళ్ళీ దీక్షగా చూడసాగింది.

చిలక పిల్లి ఆలోచనలూ, పోకడలూ అన్నీ చూస్తోంది. అది ఎప్పుడు తనవీడకి దూకుతుందో అని గజగజ వణికిపోతోంది. రెక్కలల్లార్చడానికి, ఎగరడానికి ప్రయత్నించి మళ్ళీ ఊరుకోటే దిగాలుగా ఉండిపోతోంది.

నేను ఈజీఛైరులో కూర్చుని ఈ నిశ్శబ్దనాటకం యావత్తూ గమనిస్తున్నాను. ప్రమాదం సంభవించే పక్షంలో జోక్యంచేసుకోడానికి సిద్ధంగా పెద్దకర్ర ఒకటి దగ్గర పెట్టుకున్నాను.

"ఇదేదో తినదగిన పదార్థమే" అని నిర్ణయించుకున్నట్లు కృష్ణ మళ్ళీ లేచి నుంచుంది. ఈ మధుర మైన ఆలోచనతో దానిమొగ్గు గగుర్పొడిచింది. పులకరించింది. ఒకవిధమైన తన్మయత్వం, పరవశత్వం, చెప్పలేనంత ఆనందం కలిగాయి దానికి. "పచ్చగా ఉంటేనేం, చాలా రుచిగా ఉండేట్లు తోస్తోంది. ఇదేదో సీమనుండి దిగుమతి అయిన ఆహార పదార్థం కావచ్చు" అనుకున్నది. నోట్లో నీళ్ళూరినాయి కాబోలు ముంగాలితో మూతి తుడుచుకుంది. గభీమని ఒక్కసారిగా, చిలకకొయ్య కిందుగా ఉన్న మంచంపట్టెమీదికి ఎగిరింది.

చిలక తనకు రాబోయే ప్రమాదాన్ని గుర్తించి అకస్మాత్తుగా గదిలోని నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ ఇలా అరిచింది: "అన్నం తిన్నావా రామూ?"

ఈమాటలు స్పష్టంగా మనిషి మాట్లాడినట్లు వినిపించాయి. పిల్లి అదిరిపోయింది. ఒక తుపాకిమోత,

---

రిస్తున్నట్లు పిల్లలు, పాపలు, వృద్ధులు, యువకులు, పురుషులు, స్త్రీలు ఎందరెందరో కనిపించారు. వారందరిపయిన ఆయనకు జాలి, వాత్సల్యము కలిగినాయి. వారందరూ ఆయనను గౌరవంతో ప్రేమతో చూస్తున్నారు.

"దయామయుడైన భగవంతుడు నాకిచ్చిన జీవితం నేను వృథాచెయ్యలేదు." అనుకుంటూ ఆయన సంతోషంగా కన్నులు మూశాడు. ★